నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31.0°
కనిష్ఠం 6.0°

నిర్మల్

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntnirmal.com పేజీలు : 16



మాట్లాడుతున్న విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల, పక్కన కలెక్టర్ ప్రశాంతి



ఈద్‌గాం ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి (ఫైల్)

తొలి వేటు పడింది

- ఈద్‌గాం ఎస్టీ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్..!
- సకాలంలో విధులకు రాకపోవడంపై చర్యలు
- నిర్లక్ష్యం, అక్రమార్కులపై కలెక్టర్ కొరడా
- ముందుగా అన్ని శాఖలపై అధ్యయనం
- తాజాగా క్షేత్రస్థాయిలో పర్యటనలు షురూ

3

కలెక్టర్ ఎం.ప్రశాంతి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. సరిగ్గా పక్షం రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఆమె ముందుగా శాఖల వారీగా అధ్యయనానికి ప్రాధాన్యత ఇచ్చారు. 15 రోజుల తర్వాత క్షేత్రస్థాయిలో పర్యటనలపై దృష్టి సారించారు. ఒక్కో శాఖ ప్రగతి, నిధుల వ్యయంపై సుదీర్ఘ సమావేశాలు నిర్వహించిన ఆమె పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడంపై దృష్టిపెట్టారు. తాజాగా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. నిర్లక్ష్యం, అక్రమార్కులపై కొరడా ఝుళిపించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే విధులకు సకాలంలో హాజరుకాని ఓ వార్డెన్ సస్పెన్షన్‌కు ఆదేశించారు.

-నిర్మల్ ప్రధాన ప్రతినిధి/ నమస్తే తెలంగాణ

పాల ఉత్పత్తులను పెంచుతాం..

- పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రత్యేక కృషి
- విజయ డెయిరీ ఎండీ నిర్మల
- జిల్లా కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం పరిశీలన
- పట్టణంలో రూ.2 కోట్లతో ప్యాకింగ్ కేంద్రం ఏర్పాటు

వివరాలు 16లో..

రాష్ట్రంలో పాల ఉత్పత్తులను పెంచి మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల అన్నారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని సోఫినగర్ పాలశీతలీకరణ కేంద్రాన్ని, రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వారం రోజుల్లో పాత యంత్రాలను మార్చనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని జిల్లాల్లో పాడి పరిశ్రమ సమైక్య సంఘాలను ఏర్పాటు చేసి పాల ఉత్పత్తిని పెంచుతామన్నారు. జిల్లా కేంద్రంలో రూ. రెండు కోట్లతో ప్యాకింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

-నిర్మల్ టౌన్

పల్లెల్లో 'ఎన్‌ఎస్‌ఎస్' సేవలు

9

- జోరుగా శీతాకాల శిబిరాలు
- ఉత్సాహంగా పాల్గొంటున్న వలంటీర్లు
- వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సులు

ఫిబ్రవరి నాటికి 'భగీరథ' జలాలు

16

- 61 గ్రామాలకు సరఫరా
- చురుగ్గా కొనసాగుతున్న పనులు
- ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- కడెంలో పనుల పరిశీలన

ఫిబ్రవరి చివరి నాటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించేందుకు పనులు వేగంగా సాగుతున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. శుక్రవారం కడెంలోని మిషన్ భగీరథ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఫిబ్రవరిలో మొదటి విడతగా 61 గ్రామాల ప్రజలకు శుద్ధ జలాలు అందిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో నీటి ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. పెంబి మండలంలోని అనేక గ్రామాల్లో అటవీ అనుమతులు పూర్తిస్థాయిలో రాని కారణంగా ట్యాంకుల నిర్మాణాలు కాస్త ఆలస్యంగా సాగుతున్నాయన్నారు.

-కడెం



మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

నిర్మల్ పట్టణ ఎస్సైగా అశోక్


డి. అశోక్

నిర్మల్ క్రైం : నిర్మల్ పట్టణ ఎస్సైగా అశోక్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. సోన్ ఏఎస్సైగా పనిచేసిన అశోక్‌కు ఎస్సైగా ప్రమోషన్ కల్పిస్తూ ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లోని ఎస్సై శిక్షణ కేంద్రానికి బదిలీ చేశారు. శిక్షణ పూర్తి చేసుకోవడంతో నిర్మల్ టౌన్ బాధ్యతలను అప్పగించారు.

ప్రజల సహకారంతోనే నేరాలకు అడ్డుకట్ట


మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్‌కుమార్

కుంటాల : ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే నేరాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయవచ్చని భైంసా రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా కుంటాలకు వచ్చారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో దొంగతనాల నివారణకు ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతర గస్తీ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నేరాలకు కళ్లెం వేసేందుకు కుంటాలతో పాటు కల్లూర్ తదితర గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. కుంటాల గ్రామ పంచాయతీని సందర్శించిన ఆయన వార్డు సభ్యులు, సర్పంచితో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచి అప్క గజ్జరాం సీఐని ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన సీఐ ప్రవీణ్‌కుమార్ గ్రామాల స్థితి గతులను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్సై యూనీస్, సిబ్బంది ఉన్నారు.

వీఆర్‌ఏ మృతికి కారకులను శిక్షించాలి

నిర్మల్ టౌన్: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం శంషాపూర్‌లో ఇసుక మాఫియా దాడితో వీఆర్‌ఏ మృతి చెందినందున దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గ్రామ వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు భోజన్న, ప్రధాన కార్యదర్శి శేఖర్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలో వీఆర్‌ఏ మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. ఇసుక రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీఆర్‌ఏ సాయిలును ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్య చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాయన్న, రాజేశ్వర్, ముత్యం, భూదేవి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వీఆర్‌ఏ సంఘ నాయకులు

నిర్మల్‌టౌన్: కలెక్టర్ ప్రశాంతిని శుక్రవారం వీఆర్‌ఏల సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణంరాజేశ్ ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏ మృతికి కారణమైన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం ఆర్డీవో ప్రసునాంబను కలిసి పుష్పగుచ్ఛం అందించి వినతిపత్రం సమర్పించారు.


కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం నాయకులు భోజన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

బేల: మండల సరిహద్దు ప్రాంతాలైన శంకర్‌గూడ, ఉపస్‌నాల గ్రామాల సరిహద్దులో అక్రమంగా విక్రయిస్తున్న మద్య బాటిళ్లను శుక్రవారం ఎస్సై కోల నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించి పట్టుకున్నారు. ఈ దాడిలో 160 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ బాటిళ్ల విలువ రూ.15వేలు ఉంటుందన్నారు. అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆదివాసీ గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి


పోలీసులకు గుస్సాడీ వేషధారణలో స్వాగతం పలుకుతున్న ఆదివాసీలు


ట్యాంకును పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

దస్తురాబాద్ (కడెం) : మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన గొండుగూడ గ్రామాన్ని శుక్రవారం ఖానాపూర్ సీఐ ఆకుల అశోక్ దస్తురాబాద్ ఎస్సై నాగపురి శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గొండుగూడ గ్రామానికి దాతల సహకారంతో పోలీసులు చేపట్టిన పనులకు స్పందంచిన ఆదివాసీలు పోలీసులు గ్రామానికి చేరుకోగానే గుస్సాడీ వేషధారణతో స్వాగతం పలికారు. సీఐ, ఎస్సై ఇటీవల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోరు, నీటి ట్యాంకును పరిశీలించారు. సీఐ, ఎస్సై మాట్లాడుతూ... మారుమూల గిరిజన గ్రామం నుంచి ఇప్పటి వరకు ఒక్కరు కూడా పాఠశాలలకు వెళ్లకుండా గ్రామానికే పరిమితమైన విషయాన్ని గుర్తించి పట్టాలు కలిగిన రైతులతో మాట్లాడి గ్రామానికి రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దస్తురాబాద్ నుంచి ఆకొండపేటకు వెళ్లే రహదారి గుండా 2 కిలో మీటర్ల రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో ఇక్కడి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి బోరు ఏర్పాటు చేసి, నీటి ట్యాంకును అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ ట్యాంకు ద్వారా ప్రజలకు నిత్యం తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేందుకే రోడ్డు మార్గాన్ని మెరుగుపర్చామని, ప్రజలు బయటి ప్రాంతాలకు వచ్చేందుకు ఈ రహదారి ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఆదివాసీ గ్రామానికి పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల విషయాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన పోలీసుల సహకారానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మల్‌లో మట్కా నిర్వాహకుల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పట్టణ సీఐ జాన్‌దివాకర్


స్వాధీనం చేసుకున్న నగదు

నిర్మల్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఏఎన్‌రెడ్డి కాలనీ శివారు ప్రాంతంలో మట్కా నిర్వాహకులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ జాన్‌దివాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భైంసా పట్టణానికి చెందిన వికేశ్ జిల్లా కేంద్రంలో 15 రోజులుగా పలువురు యువకులను మట్కా ఆడేందుకు ప్రొత్సహిస్తున్నారని తెలియడంతో నిఘా పెట్టామన్నారు. ముందస్తు సమాచారం మేరకు ఏఎన్‌రెడ్డి కాలనీలో దాడి చేయగా వికేశ్‌తో పాటు పట్టణంలోని బేస్తావర్‌పేట్‌కు చెందిన కూన గంగాధర్, నాయుడివాడకు చెందిన ఆకుల ప్రకాశ్‌ను పట్టుకొని వీరివద్దనుంచి రూ. 42500 నగదు, మారుతి కారు, మోటర్ సైకిల్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్సై బాల కృష్ణ తదితరులున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఒకరి మృతి


దేవన్న మృతదేహం

కుభీర్: మండలంలోని పల్సి గ్రామానికి చెందిన శీలేవార్ దేవన్న(60) శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని నిజామాబాద్ తరలించినట్లు కుభీర్ ఎస్సై రమేశ్ తెలిపారు. మండలంలోని పల్సి గ్రామానికి చెందిన ధర్పల్లి సాయన్న పల్సర్‌పై పల్సి నుంచి రంజని వైపు వెళ్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన శీలేవార్ రాజేందర్ ద్విచక్రవాహనం పై తన తాత శీలేవార్ దేవన్నను కూర్చోబెట్టుకుని రంజని వైపు నుంచి పల్సికి వస్తున్నారు. పల్సి తండా-1 సమీపంలో వేగంగా ఎదురెదురుగా వచ్చిన వాహనాలు బలంగా ఢీ కొన్నాయి. ఈఘటనలో దేవన్న అక్కడి కక్కడే మృతి చెందాడు. బండిని నడుపుతున్న దేవన్న మనవడు రాజేందర్ కాలు విరిగి రక్త స్రావమైంది. తండా వాసులు, పల్సి గ్రామస్తులు వీరిని నిజామాబాద్ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గృహిణి ఆత్మహత్య


లక్ష్మి మృతదేహం

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన గొనుకొప్పుల లక్ష్మి అనే వివాహిత మహిళ శుక్రవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. పోలీసుల కథనం ప్రకారం మృతురాలి భర్త నారాయణ కొన్ని సంవత్సరలుగా విదేశాలకు బతుకుదెరువు కోసం వెళ్లాడు. ఆయనకు అక్కడ సరైన పని దొరకక పనిచేస్తున్న చోట, స్వగ్రామం పొన్కల్‌లో అప్పులు పెరిగిపోయి మనస్తాపం చెందిందని ఏఎస్సై నర్సయ్య తెలిపారు. అప్పులు పెరిగిపోయి, వాటిని తీర్చే దారిలేక తీవ్ర వేదనతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలికి భర్త నర్సయ్య, కొడుకు, కూతురు ఉన్నారని చెప్పారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలి



ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్న ఎస్సై చంద్రశేఖర్

నిర్మల్ క్రైం : వాహనదారులు పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలని ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తిరుమల లాడ్జి వద్ద వాహనదారులు ఇష్టారీతిన వాహనాలను పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తడంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఇష్టారీతిన వాహనాలను నడుపవద్దని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

బేల: మండలంలోని కాంగార్‌పూర్ పెన్‌గంగా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం తహసీల్దార్ ఠాకూర్ నందకిశోర్ సింగ్ పట్టుకున్నారు. గూడ, మణియార్‌పూర్‌లో 11ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి మాటు వేసి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ యనతో పాటు ఆర్ఐ రాందాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఏఎస్సై సాజిద్ అలీ తెలిపారు. రెండు ట్రాక్టర్ల ద్వారా చింతల్‌చాంద గోదావరి తీరం నుంచి చామన్‌పెల్లి వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పట్టుకున్న ట్రాక్టర్లను తదపరి చర్యల నిమిత్తం తహసీల్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

తొలి వేటు పడింది


వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి (ఫైల్)

నిర్మల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ: జిల్లా కలెక్టర్‌గా ఎం.ప్రశాంతి డిసెంబరు 18న బాధ్యతలు తీసుకున్నారు. హైదరాబాద్ జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన ఆమె తొలిసారిగా నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరారు. జిల్లాలో బాధ్యతలు తీసుకున్నాక తొలి మూడు, నాలుగు రోజులు పరిచయ కార్యక్రమాలుండగా.. తర్వాత శాఖల వారీగా అధ్యాయనంపై దృష్టి సారించారు. ఒక్కోశాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించి.. సంబంధిత శాఖకు వచ్చిన బడ్జెట్, నిధుల వ్యయం, విధించిన లక్ష్యం, సాధించిన ప్రగతి వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలతో పాటు ఇతర ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టారు. సదరు పథకం అమలులో జిల్లా రాష్ట్రస్థాయిలో ఏ స్థానంలో ఉంది.. మెరుగుపడేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. ఇందులో అధికారుల బాధ్యతలు ఏంటి.. తనపరంగా ఎలాంటి సహకారం అవసరమో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఆయా శాఖల ప్రగతిపై సమీక్ష

రాష్ట్ర గృహనిర్మాణ, దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా ప్రగతిపై లోతుగా చర్చించారు. శాఖల పరంగా ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సహకారం అవసరం.. శాఖల పరంగా సిబ్బంది, నిధులు, ఇతర ఇబ్బందులను అడిగారు. మార్చి నెలాఖరుకు శాఖలు తమ లక్ష్యాలను చేరేలా అధికారులంతా కృషి చేయాలని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రగతి పరంగా ముందంజలో ఉన్న శాఖ అధికారులను అభినందించడంతో పాటు వెనుకబడిన శాఖల పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సుమారు 15రోజుల పాటు వివిధ శాఖలపై అధ్యాయనంపై దృష్టి సారించిన కలెక్టర్ తాజాగా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏంటో తెలుసుకునేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి పర్యటన, ఆకస్మిక తనిఖీలపై దృష్టిపెట్టారు. విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలకు ఉపక్రమించారు.

ఆకస్మిక తనిఖీలు

గురువారం క్షేత్ర పర్యటనకు బయలుదేరిన కలెక్టర్ ప్రశాంతి ఈద్‌గాంలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం 8 గంటల సమయంలో వసతి గృహాన్ని తనిఖీ చేశారు. 8 గంటల నుంచి 8.30 గంటల మధ్య విద్యార్థులకు అల్పాహారం పెట్టాల్సి ఉండగా.. వర్కర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఇన్‌చార్జి వార్డెన్) అందుబాటులో లేరు. పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయి. సమయానికి విద్యార్థులకు అల్పాహారం పెట్టకపోవడం, వార్డెన్, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడంతో బాధ్యులపై చర్యలకు కలెక్టర్ ఆదేశించారు. ఇన్‌చార్జి వార్డెన్ రాథోడ్ కవిత (ఫుల్ అడిషినల్ చార్జి)పై సస్పెన్షన్‌కు డీటీడబ్ల్యూవో జనార్దన్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఆమెను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అనంతరం దిలావర్‌పూర్ మండలంలో క్షేత్ర పర్యటన చేపట్టారు. స్థానికంగా ఉన్న రెండు ప్రభుత్వ హాస్టళ్లకు వెళ్లారు. అక్కడి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు అవుతున్నారా..? విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందుతుందా... పీహెచ్‌సీలో సిబ్బంది సమయసారిణి పాటిస్తున్నారా.. వైద్య సేవలు సరిగా అందుతున్నాయి.. పరిసరాల పరిశుభ్రం ఎలా ఉంది.. అనే అంశాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్‌గా విధులు చేపట్టిన 15 రోజుల తర్వాత తొలివేటు వేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈద్‌గాం ఇన్‌చార్జి వార్డెన్‌ను సస్పెండ్ చేయగా.. మిగతా శాఖలు, అధికారుల తీరుపై కలెక్టర్ దృష్టి సారించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, ఆకస్మిక తనిఖీలు చేసి నిర్లక్ష్యం, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. అధికారులతో పరిచయ కార్యక్రమాలు, శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చిన ఆమె క్షేత్రస్థాయిలో పరిస్థితిపై దృష్టి పెట్టారు. ఆకస్మిక తనిఖీలు, పర్యటనలు చేపట్టి నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కొరడా ఝుళిపించేందుకు నిర్ణయించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు, క్షేత్రస్థాయి పర్యటనలతో వివిధ శాఖల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారుల్లో గుబులు మొదలైంది.

భైంసాలో కేంద్రబృందం పర్యటన


వార్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వివరణ తీసుకుంటున్న అధికారులు

భైంసా, నమస్తే తెలంగాణ : మున్సిపాల్టీలో స్వచ్ఛతపై సమరం జరుగుతోంది. స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సర్వేక్షణ్' పేరుతో బల్దియాలకు అవార్డు ప్రకటించింది. ఇందులో భాగంగా శుక్రవారం భైంసా మున్సిపాల్టీ పరిధిలో కేంద్ర బృందం ఆయా వార్డుల్లో పర్యటించింది. రెండో రోజు వార్డుల్లోని ప్రజలకు వద్దకు వెళ్లి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారుల పని తీరును దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో కేంద్ర బృందం అధికారి ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ జయరాజ్, డీఈ వెంకట శేషయ్య, స్వచ్ఛ సర్వేక్షణ్ అంబాసిడర్ తేజస్వీని, సిబ్బంది తదితరులున్నారు.

దిలావర్‌పూర్‌లో 'దఫ్ని' సందడి

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్‌లో సినిమా యూనిట్ సందడి చేస్తోంది. సాయి సుధ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దఫ్ని సినిమా షూటింగ్ కొనసాగుతోంది. శుక్రవారం షూటింగ్‌ను చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. ఈ సినిమాకు జాన్ జక్కి దర్శకత్వం వహిస్తున్నారు. ఉదయం పల్లెటూరి వాతావరణంలో హీరో హీరోయిన్‌లపై పాటకు సంబంధించిన సన్నివేశాల ను చిత్రీకరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షూటింగ్ జరిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ మరిచిపోని రీతిలో కదిలి ఆలయం వద్ద పచ్చని పంట తోటలున్నాయని చెప్పారు. చిత్ర నిర్మాత నిర్మాత భాస్కర్, కెమెరామెన్ జగన్, ప్రొడక్షన్ మేనేజర్ శ్రీనివాస్, కోడైరెక్టర్ రాజ్‌మోహన్,అధికారి ప్రదీప్,రాజు, బి రాజు సప్పల రవి తదితరులు షూటింగ్ వద్ద ఉన్నారు.


పంట చేనులో ఓ సన్నివేశం

పేదలకు భూములిచ్చి ఆదుకోవాలి

కడెం : మండలంలోని కన్నాపూర్ పంచాయతీ పరిధిలోని చిన్న క్యాంపు గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 266లోని ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం కన్నాపూర్, చిన్నక్యాంపు గ్రామాలకు చెందిన ప్రజలు తహసీల్దార్ నర్సయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల సర్వే నంబర్ 266లోని ప్రభుత్వ భూమిని కన్నాపూర్ గ్రామానికి చెందిన 102 మంది దళితులకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. చిన్నక్యాంపు గ్రామానికి చెందిన ఎస్సీలకు ఒక్కరికీ ఇవ్వకుండా కన్నాపూర్ గ్రామానికి చెందిన వారికి మాత్రమే పంపిణీ చేశారని ఆరోపించారు. కన్నాపూర్ గ్రామానికి చెందిన బీసీలకు పూర్తిస్థాయిలో కేటాయించలేదని గ్రామానికి చెందిన కొందరు బీసీ వర్గానికి చెందిన వారు వాపోయారు. ఇది వరకు భూములు కలిగి ఉన్న వారికి తిరిగి పట్టాలిచ్చారని, అర్హత కలిగిన వారికి కేటాయించకపోవడం అన్యాయమని చెప్పారు. కన్నాపూర్, చిన్నక్యాంపు గ్రామాల్లో నిరుపేదలైన ప్రజలను గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిన్నక్యాంపు గ్రామానికి చెందిన లింగంపెల్లి రాంకిశోర్, నక్క ప్రశాంత్, పీసరి రవి, కాశిపాక నగేశ్, లింగంపెల్లి శేఖర్, తర్ర గంగమౌళి, కానిపాక హనోక్, బండారి గంగారాం, నక్క లక్ష్మణ్, కాశిపాక శ్రీనివాస్, కన్నాపూర్ గ్రామానికి చెందిన కే పద్మాకర్, శివకుమార్, మేడి శివకుమార్, మాదం సతీశ్, బైరి లింగన్న, జక్కుల భీమన్న, మాదం మహేశ్, కొమురయ్య, గంగన్న, సత్యనారాయణ, రాజన్న, మధుకర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

ఏబీవీపీ నూతన కార్యవర్గం



ఏబీవీపీ నూతన కార్యవర్గ సభ్యులు

పెంబి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కార్యవర్గ కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఏబీవీపీ ఖానాపూర్ భాగ్ కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఏబీవీపీ రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. ఏబీవీపీ మండల కన్వీనర్‌గా జోగు శేఖర్, కోకన్వీనర్‌గా మల్లపల్లి శైలేందర్, మండల సంఘీవుని ఇన్‌చార్జిగా సాయికిరణ్, సభ్యులుగా ప్రశాంత్, నవీన్, వెంకటేశ్, పరమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భూమేష్,సందీప్,ప్రభాకర్,విష్ణులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్సు పాసుల జారీ



బస్‌పాస్‌లను అందజేస్తున్న ఈవోపీఆర్డీ

ఖానాపూర్: తర్లాపాడులో శుక్రవారం వికలాంగులకు నిర్మల్ ఆర్టీసీ డిపో సిబ్బంది బస్సుపాసులను జారీ చేశారు. ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్ రావు, గ్రామ నాయకులు, ఆర్టీసీ సిబ్బందితో కలిసి ఈ పాసులను వికలాంగులకు అందజేశారు. గ్రామంలో మొత్తం 33 మంది వికలాంగులున్నారని, వారి సౌకర్యం కోసం ఆర్టీసీ 50 శాతం రాయితీతో బస్సు పాసులను అందజేస్తుందని ఖానాపూర్ ఆర్టీసీ బస్‌పాస్‌ల ఇన్‌చార్జి అజ్మీరా శంకర్‌నాయక్ తెలిపారు. నాయకులు కట్ట శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, గోపు రత్నం, అంగన్‌వాడీ టీచర్ సుకన్య, ఆశా వర్కర్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబార్ వెంకటేశ్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు ప్రజలు సహకరించాలి

కడెం : పన్నుల వసూళ్లకు ప్రజలకు సహకరించాలని ఈవోపీఆర్డీ శ్రీలత అన్నారు. శుక్రవారం కన్నాపూర్‌లోని నూతన పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపెల్లి భీమక్క, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాములు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

9న ఉత్తమ ఉపాధ్యాయుల సమ్మేళనం

ఖానాపూర్: హైదరాబాద్‌లో 'ఆట' ఆధ్వర్యంలో 9వ తేదిన ఉత్తమ ఉపాధ్యాయుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అవార్డీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ వాల్గోట్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ సమ్మేళనం జరుగుతుందన్నారు. గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన టీచర్లు ఈ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అవార్డు టీచర్లకు ప్రభుత్వం తరపున రావలసిన రాయితీల గురించి ఈ సమ్మేళనంలో చర్చిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9441728535 సెల్ నంబర్లో సంప్రదించాలని సూచించారు.

రజక మహా గర్జనను జయప్రదం చేయండి

ఖానాపూర్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఈ నెల 7న జరుగనున్న రజక మహా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘ మండల అధ్యక్షుడు సట్ల శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రజక ఎస్సీ సాధనా సమితి కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి, రజకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారన్నారు. 7వ తేదీన ఆమె పాదయాత్ర ముగియనున్న సందర్భంగా సరూర్‌నగర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల రజకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు సిరిగారపు లింగన్న, సట్ల చిన్న నర్సయ్య, కొత్తకొండ శేఖర్, ఒరగంటి శ్రీనివాస్, రాజేశ్వర్, సట్ల రాజేశ్వర్ ఉన్నారు.

రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కడెం : కడెం మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జాలిగామ నర్సయ్య (కడెం), అధ్యక్షుడిగా మండపెల్లి రమేశ్ (దిల్దార్‌నగర్), ఉపాధ్యక్షుడిగా ఆర్పూర్ గంగాధర్ (సారంగపూర్), ప్రధాన కార్యదర్శిగా గంపల శ్రీనివాస్ (ఉడుంపూర్), కోశాధికారిగా మతలపురం శ్రీనివాస్ (చిట్యాల), ప్రచార కార్యదర్శిగా నేరెళ్ల రాజు (కడెం), ముఖ్య సలహాదారులుగా సట్ల రాజన్న, బీ శంకర్, మామిడిపెల్లి రాజలింగం, అలుగొండ గంగన్న, వన్నెల సత్తన్న, కార్యవర్గ సభ్యులుగా సత్యన్న, ఒల్లెపు దుర్గయ్య, గంగాధర శేఖర్, పెద్దన్న, లక్ష్మి, వనితను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. రజక సంఘం యువజన సంఘాన్ని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం మండలాధ్యక్షుడిగా నేరేళ్ల మహేశ్, ఉపాధ్యక్షుడిగా జాలిగామ రంజిత్, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి రాకేశ్, సహాయ కార్యదర్శిగా చెలిమెల అజయ్, కోశాధికారిగా మతలపురం లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా కట్కూరి రాజమల్లు, సభ్యులుగా నస్పూరి రవి, కల్లూరి రాజు, వెంకటేశ్, కట్కూరి రాము, మనోజ్‌ను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు నేరేళ్ల మహేశ్ తెలిపారు.



రజక సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



బీసీ సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు

దస్తురాబాద్ (కడెం) : వెనకబడిన తరగతుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం దస్తురాబాద్‌లో ఎన్నుకున్నారు. ముందుగా మండల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సముద్రాల వెంకటవర్మ, ప్రధాన కార్యదర్శి దొనకంటి వెంకటస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మర్కంటి జీవన్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌షిండే, ఖానాపూర్ మండల కార్యదర్శి భూసాని గంగాధర్ హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చుంచు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా దీటి సత్తయ్య, కోశాధికారిగా గంగాధరి సత్యానారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా పోతుగంటి హన్మాగౌడ్, ఉపాధ్యక్షులుగా ఈద చిలుకలయ్య, నల్లపు నరేందర్, కటికేల రమేశ్, సంయుక్త కార్యదర్శులుగా ముత్తి భూమేశ్, బత్తుల మహేశ్, అధికార ప్రతినిధులుగా అమరవేణి గంగన్న, ఆకుల రవి, అర్గుల నాగన్న, అర్గుల రాజేందర్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా ముప్పిడి కిష్టయ్య, బత్తుల మల్లేశ్, కార్యవర్గ సభ్యులుగా వెల్పుల భూమన్న, బత్తుల సత్తన్న, మారాజు తిరుపతి, కునారపు పోశన్న, గొల్లపెల్లి శేఖర్‌ను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు చుంచు వెంకన్న తెలిపారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

కడెం : మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని గొండుగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులకు శుక్రవారం స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బొడ్డు గంగన్న మాట్లాడుతూ...చలికాలంలో గిరిజన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గిరిజనులకు సహాయపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్లు వేముల శ్రీనివాస్, గంధం మహేందర్, బండారు వెంకటేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఎంవీఐపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ టౌన్: జిల్లా కేంద్రంలో రవాణాశాఖాధికారిగా పని చేస్తున్న జిల్లా అధికారి అజయ్‌కుమార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బైంసా మండలం కోతుల్‌గావ్‌కు చెందిన ఎంపీటీసీ సుదీప్ కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వాహనాల తనిఖీలో భాగంగా బైంసా ప్రాంతంలో బ్రోకర్ల సహాయంతో లక్షలాది రూపాయిలను వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఈయనపై అనేక ఫిర్యాదులున్నాయని గుర్తు చేశారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

7 వరకు 144 సెక్షన్ పొడగింపు

ఖానాపూర్: ఏజెన్సీ ప్రాంతంలో శాంతి భద్రతల సమస్య కారణంగా ఈ నెల 7 వరకు ఖానాపూర్ ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఖానాపూర్ ఎస్సై వినయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి వరకు ఈ ప్రాంతంలో సమావేశాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, బహిరంగ సభలు, ఆందోళనలు, గుంపులు గుంపులుగా మనుషులు ఒకే చోట ఉండడం నిషేధమన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు ప్రయత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

22న బోథ్‌లో పీవైఎల్ సభ

పెంబి: మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం మండల సమావేశాన్ని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ముస్కె శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల చంటి మాట్లాడుతూ ఈనెల 22న బోథ్‌లో నిర్వహించనున్న సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజన్న, నాయకులు మంచికంటి లక్ష్మణ్, అంకుష్‌రావు, మోహన్, యువకులు పాల్గొన్నారు.

నేడు కందుల కొనుగోళ్లు ప్రారంభం

ఖానాపూర్: ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం కందుల కొనుగోళ్లను ప్రారంభిస్తున్నట్లు పీఏసీఎస్ సీఈవో భూమి ఆశన్న తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో జరిగే ఈ కొనుగోళ్లను శాసన సభ్యురాలు అజ్మీరా రేఖాశ్యామ్‌నాయక్ ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారన్నారు. క్వింటాలు కందులకు ప్రభుత్వం రూ. 5450 చెల్లిస్తుందని పేర్కొన్నారు.

మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా బుచ్చన్న

ఖానాపూర్: ఖానాపూర్ మండల మేదరి కాళేశ్వర సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఆ సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎనుగందుల బుచ్చన్న, గౌరవ అధ్యక్షుడిగా సిలివేరి లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా గైని నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా మదిరె శ్రీనివాస్, కోశాధికారిగా మదిరె సతీశ్, ప్రచార కార్యదర్శిగా మదిరె గంగారాజం, కార్యదర్శిగా మదిరె చిన్న నర్సయ్యను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మదిరె వెంకట్ మహేంద్ర తెలిపారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా రాము

మేదరి యువజన సంఘం మండల అధ్యక్షుడిగా మదిరె రామును ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా గైని నవీన్, ప్రధాన కార్యదర్శిగా మామిడిపెల్లి రవి, కోశాధికారిగా ఎనుగందుల హరీశ్, ప్రచార కార్యదర్శిగా ఊరె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దస్తురాబాద్ (కడెం) : మండలకేంద్రానికి చెందిన రామగిరి ధర్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి శుక్రవారం మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, టీఆర్ఎస్ నాయకుడు చుంచు వెంకన్న రూ. 2 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు గోపాల్, కుమార్, బరిగెల దశరథ్, లక్ష్మణ్, ముస్తాఫా, సంపత్, రాజారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

ముథోల్

అన్నదాతకు అన్నీ మంచి రోజులే

- 24 గంటల ఉచిత కరెంటు ఘనత సీఎం కేసీఆర్‌దే
- ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూర్ : దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుల కోసం వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దీంతో అన్నదాతలకు అన్నీ మంచిరోజులే అని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తానూర్‌లో రూ. 17లక్షల వ్యయంతో నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయ భవన ప్రారంభం, తహసీల్ కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో అన్నదాతలు నానా కష్టాలు పడ్డారని, ఇవన్నీ గ్రహించిన సీఎం కేసీఆర్ అనేక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ. 4వేలు అందజేయడానికి ఇప్పటికే భూ రికార్డుల ప్రక్షాళన నిర్వహించినట్లు గుర్తు చేశారు. నిరంతరాయంగా కరెంటు సరఫరాతో రాత్రివేళల్లో కాకుండా పనులు ముగించుకున్న తర్వాత పగలే నీరుపారించే అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని వివరించారు. పెద వర్గాలకు ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ప్రవేశ పెట్టి రూ. 75వేలు ఆర్థిక సహాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. రూ. 55 లక్షలతో చేపడుతున్న మహాలింగి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కల్యాణలక్ష్మీ 37, షాదీముబారక్ 4 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎంపీపీ బాలేరావు లాలూ, జడ్పీటీసీ పోతాజీరావు పటేల్, సర్పంచి మాధవ్‌రావు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, డీసీసీబీ డైరెక్టర్ ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయా మండలాల చైర్మన్లు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, చిన్నారావు, లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు బాశెట్టి రాజన్న, ఉత్తమ్ బాలేరావు, మైశేఖర్ సాయిలు, శ్యాంసుందర్ లడ్డా, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో నాగనాథ్, టీఆర్ఎస్ నాయకులు భోజన్న, గంగాధర్, రమేశ్ పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, పుండ్లీక్, నాగేశ్వర్‌రావు, గౌర శ్రీనివాస్, లక్ష్మణ్, సాతప్ప పటేల్, ఎంపీటీసీలు సతీశ్‌రెడ్డి, విఠల్, సోనాబాయి, సర్పంచులు తులసీరాం, మాధవ్‌రావు పటేల్, సురేశ్, గంగాప్రసాద్, సంజీవ్‌రావు, శోభాబాయి మధు పటేల్, ముథోల్ మేనేజర్ రీచా రాణి, సీఈవో భూమయ్య, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


పీఏసీఎస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మున్సిపల్ కమిషనర్లకు సన్మానం


కమిషనర్లను సన్మానిస్తున్న జాబెర్ అహ్మద్

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న, కొత్తగా వచ్చిన కమిషనర్లను మున్సిపల్ వైస్ చైర్మన్ జాబెర్ అహ్మద్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్ ప్రభాకర్, ఆర్మూర్ నుంచి ఉద్యోగోన్నతిపై వచ్చిన కమిషనర్ జయరాజ్‌ను పూలమాల, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్,

లోకేశ్వరం ఎస్సైకి..

లోకేశ్వరం : మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మధుసుమన్‌ను స్థానిక శివాలయ కమిటీ శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సుభాస్‌రెడ్డి, కోశాధికారి నవనీత్‌రావు, వీడీసీ సభ్యులు రాందాస్, మెడికల్ రాజు, నాయకులు సిర్పెల్లి సాయన్న, మామిడి లక్ష్మణ్, రవీందర్ చారి, పాల గంగాధర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యుడికి..


మైశేఖర్ సాయిలును సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘ సభ్యులు

భైంసారూరల్ : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బాసర ఆలయ పాలకవర్గ సభ్యుడు మైశేఖర్ సాయిలును అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. పూలమాల, శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ కో కన్వీనర్ అనంతుల నిఖిల్, అంబేద్కర్ సంఘం సభ్యులు లక్ష్మణ్, గోపి, దయాకర్, ఉపాధ్యాయులు శంకర్, సాయిప్రసాద్, బాజారెడ్డి, ధీరజ్, లస్మన్న, మాయాదేవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

హజ్గుల్‌లో గ్రామసభ

భైంసారూరల్ : మండలంలోని హజ్గుల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాము అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పారిశుధ్య పనులు, విద్యుద్దీపాలు, అంతర్గత రోడ్లు, నీటి సమస్యను గ్రామస్తులు తెలియజేయగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈవోపీఆర్డీ శివకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మోతిశ్యాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సామాజిక తనిఖీలు

కుంటాల : మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై క్షేత్రస్థాయి సామాజిక తనిఖీలు చేపడతామని ఏపీవో శివలింగం తెలిపారు. జనవరి 2017 నుంచి నవంబర్ వరకు రూ. 3కోట్ల 69లక్షల వ్యయంతో చేపట్టిన పనులపై గ్రామాల వారీగా తనిఖీ బృందాలు వివరాలను సేకరిస్తారని అన్నారు. 18 మంది వీఎస్‌ఏలు, 8 మంది డీఆర్పీలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలను సేకరించిన అనంతరం ప్రజా వేదికలో నివేదికల వివరాలను బహిర్గతం చేస్తారని వివరించారు. ఉపాధి హామీ కూలీలు, ప్రజలు తనిఖీ బృందాలకు సహకరించాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గంలో మండలవాసులు

కుంటాల : పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా కార్యవర్గంలో మండల వాసులకు చోటు దక్కింది. రాష్ట్ర కార్యవర్గంలో సురేందర్, నర్సయ్య, విఠల్‌రెడ్డి నియమితులు కాగా.. జిల్లా కార్యవర్గంలో ఆదర్శ పాఠశాలకు చెందిన తిరుపతిగౌడ్, కేజీబీవీకి చెందిన సంధ్యారాణికి చోటు దక్కింది. రాష్ట్ర, జిల్లా కార్యవర్గంలో మండల సభ్యులకు స్థానం దక్కడంపై రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల బాధ్యులు సకరపు గజేందర్, నరేశ్‌కుమార్, పీఆర్టీయూ సంఘ సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

దళితబస్తీ పథకానికి భూముల పరిశీలన

ముథోల్: మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, పిప్రి గ్రామాల్లో దళితబస్తీ పథకం కింది ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు భూములను భైంసా ఆర్డీవో రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి లేని పేద దళితులకు భూమిని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దళితులకు పంపిణీ చేసేందుకు భూములు పరిశీలిస్తున్నట్లు వివరించారు. ముథోల్ మండల కేంద్రం శివారు ఉన్న 284,221 ,756 సర్వే నంబర్లలో 21 ఎకరాలు, మండలంలోని పిప్రి గ్రామంలో ఉన్న 770,771 సర్వే నంబర్‌లో తొమ్మిది ఎకరాలు, వెంకటాపూర్ గ్రామంలో ఉన్న 68,69,79 సర్వే నంబర్‌లో తొమ్మిది ఎకరాల భూమిని పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. భూములను విక్రయించాలనుకునే వారు తహసీల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ లోకేశ్వర్‌రావు, గిర్దావర్ సత్యనారయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.


ముథోల్ గ్రామ శివారులో భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజు

నేడు ఎమ్మెల్యే రాక

బాసర : పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మండల కేంద్రానికి శనివారం రానున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గంగారావు, పాలకవర్గ సభ్యులు నూకం రామారావు, లక్ష్మి మల్కన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పర్యటనను టీఆర్ఎస్ నాయకులు, మండల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

నేడు కుస్తీ పోటీలు


తానూర్ : మండలంలోని మొగిలి గ్రామంలో జాతరను పురస్కరించుకొని శనివారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు మల్లయోధులు తరలిరావాలని కోరారు. మొదటి బహుమతి రూ. 9051, రెండో బహుమతి రూ. 5051 అందించనున్నట్లు తెలిపారు.

రేపు కార్యవర్గ సమావేశం

భైంసా, నమస్తే తెలంగాణ : ఖానాపూర్ మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 7వ తేదీన పీఆర్టీయూ జిల్లా కార్యావర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బీవీ రమణారావు, ప్రధాన కార్యదర్శులు నరేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, పూల రవీందర్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సర్వోత్తమ్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారి రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్నారు. విధుల్లో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెనూ ప్రకారం, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో మౌలిక వసతులు, అకాడమిక్ రికార్డులు, పాఠశాల పని తీరు తదితర వాటిని పరిశీలించారు. వెంట హెచ్‌ఎం జి. అంబరావు, బల్స గజ్జరాం, టీమ్ సభ్యులు భుక్య రమేశ్, విజయ్‌కుమార్‌రెడ్డి, గంగాధర్, రాజశేఖర్, వెంకట్రావ్, వసంత్‌రావు, విఠల్, రాంజీ, శైలజ, గంగాభవాని తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి రమేశ్

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

భైంసా, నమస్తే తెలంగాణ : నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవీ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో పలువురు యువకులు శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నిజాం వేణుగోపాల్, బాలాజీ సూత్రావే, పట్టణ అధ్యక్షుడు గాలి రవికుమార్, సత్యనారాయణ, అనిల్, పవన్, సంతోష్ తదితరులున్నారు.

సరస్వతీ సన్నిధిలో ప్రముఖులు


పూజలు చేస్తున్న డీసీసీబీ చైర్మన్ దామోదర్‌రెడ్డి

బాసర : సరస్వతీ అమ్మవారిని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ దామోదర్‌రెడ్డి, త్రిపుర రాష్ట్ర డీజీపీ నాగరాజు కుటుంబ సమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. బాసరకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ దామోదర్‌రెడ్డిని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు నూకం రామారావు శాలువా కప్పి సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. త్రిపుర డీజీపీ నాగరాజు కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను బహుకరించారు. డీసీసీబీ చైర్మన్ వెంట సీఈవో శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్లు గణపతిజాదవ్, డీజీపీ వెంట సీఐ రఘుపతి, ఎస్సై మహేశ్, సిబ్బంది ఐకేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హారతి తీసుకొంటున్న త్రిపుర డీజీపీ నాగరాజు దంపతులు

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రేఖానాయక్
- కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఇంద్రవెల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని 62 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంద్రవెల్లి మండలంలో 62మంది లబ్ధిదారులకు 45లక్షల60వేల 728 రూపాయల చెక్కులను అందించామన్నారు. అనంతరం మండలంలోని గోపాల్‌సింగ్‌తండాలో రూ.10లక్షలతో నిర్మించే మిషన్ భగీరథ పథకం నీటి ట్యాంకు నిర్మాణానికి


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

భూమి పూజచేశారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి..

మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో ఈ నెల 16న ప్రారంభకానున్న నాగోబా జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. కెస్లాపూర్ గ్రామాన్ని సందర్శించి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులతోపాటు మెస్రం వంశీయులకు కల్పించే సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దేవుపూజె సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ వసంత్‌రావు, తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో రమాకాంత్, సర్పంచులు మెస్రం నాగ్‌నాథ్, ఆడె విజయ, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌కే సూఫియాన్, నాయకులు దేవుపూజె మారుతి, అంజత్, నగేశ్, సంతోష్, అజీమ్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

'నాగోబా' ఏర్పాట్లలో నిర్లక్ష్యం వద్దు

ఇంద్రవెల్లి : నాగోబా జాతరను పురస్కరించుకొని ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని శిక్షణ కలెక్టర్ గోపి అన్నారు. మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో చేపడుతున్న వివిధ రకాల ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. జాతర ప్రారంభం లోపు ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. నాగోబా ఆలయ పరిసరాల ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. మర్రి చెట్లతో పాటు గోవాడ్, దర్బార్ ప్రాంతంలో భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయి అధికారులు చేపడుతున్న అభివృద్ధి పనులతోపాటు ఏర్పాట్ల పనులను పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ గోపి

మార్కండేయ ఆలయ జీర్ణోద్ధారణకు కృషి

ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్ : ఖానాపూర్‌లోని సాయినగర్‌లో ఉన్న శ్రీమార్కండేయ ఆలయ జీర్ణోద్ధారణకు కృషిచేస్తానని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యాంనాయక్ అన్నారు. ఖానాపూర్‌లోని ఆమె నివాసంలో పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు శుక్రవారం కలిసి ఆలయ నిర్మాణం కోసం రూ. 30 లక్షల నిధులు మంజూరు చేయాలని లిఖిత పూర్వకంగా కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నిధుల మంజూరు చేయిస్తానని రేఖానాయక్ హామీ ఇచ్చారు. ఇది వరకే పద్మశాలీ సంఘం కమ్యూనిటీ భవనం కోసం రూ. రెండు లక్షలు మంజూరు చేశానని, తాజాగా మరో లక్ష రూపాయలను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు కావడానికి ఆ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి పంపే సిఫార్సు లేఖను పద్మశాలీలకు అందజేశారు. పద్మశాలీ సంఘం నాయకులు ఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, గంటసాల గంగాధర్, కట్ట రాజన్న, డబ్బ శ్రీనివాస్, ఆడెపు శంకర్, అల్వాల శ్రీనివాస్, బిల్ల శంకర్, కట్టెకోల శ్రీనివాస్, జంగాల రాజ శంకర్, జోగు శ్రీనివాస్, కట్ట రాజలింగు, గడదాసు రవిచరణ్, జంగాల భీమేశ్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

క్యాలెండర్ల ఆవిష్కరణ..

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ఖానాపూర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ నిర్మాణానికి ఉపాధ్యాయులు భాగస్వాములై కేసీఆర్ ఆలోచనలకు రూపం తేవాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ నాయక్, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండలాల అధ్యక్షులు బాలాజీ, భీమలింగం, మోహన్, నాయకులు రవీందర్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల టీచర్ మేకల లింగమూర్తిని ఎమ్మెల్యే సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల

బోథ్, నమస్తే తెలంగాణ : అంగన్‌వాడీ టీచర్లు సమయం పాటించాలని ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల అన్నారు. బోథ్, నేరడిగొండ మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. బియ్యం, పప్పు దినుసులు, కోడిగుడ్ల స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు సంపూర్ణ భోజనం అందించాలన్నారు. పౌష్టికాహారం వడ్డించాలని తెలిపారు. గర్భిణుల వివరాలు నమోదు చేసి ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలకు తెలపాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్‌పై గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలన్నారు. గర్భిణులను దవాఖానలకు 102 వాహనం ద్వారా తీసుకెళ్లడం, తిరిగి తీసుకురావడం వంటి సౌకర్యాలపై అవగాహన కల్పించాలన్నారు. నేరడిగొండ మండలం కుమారి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌పై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు వెంటనే మెమో జారీ చేయాలని బోథ్ సీడీపీవో శ్రీలతను ఆదేశించారు. చాలా కేంద్రాల్లో వెడిపోయిన కోడిగుడ్లు ఉన్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల జీతాలు పెంచిందని, దానికి అనుగుణంగా పనితీరులో మార్పు తెచ్చుకోవాలన్నారు. వెంట టీఆర్‌ఎస్ నాయకురాలు మమత, టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గాజుల సురేందర్, కే.మురళీమోహన్ రెడ్డి, మల్లెపూల రమేశ్, ఎన్.జగన్‌మోహన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.


కౌఠ(బీ)లో రికార్డులు పరిశీలిస్తున్న ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- □

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- □

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ ----------- □

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit

$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ 0.53 A^o

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ --------- □ $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ □

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2h^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....□

Above equation can be simplified as $En = -13.6\ \frac{z^2}{n^2} ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E. : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**

The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant**: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL
PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrate in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ □

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

Log_e N = - λt + C, C – constant of integration


At time t = 0, N = N_o

We get $log_e N_o$ = e

log_e N = - λt + $log_e N_o$

$log_e N - log_e N_o$ = - λt

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ N = $N_o\ e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors
3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

[V] = [At^2] = [Bt] = [C]

[V] = [At^2] ⇒ LT^{-1}

LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}

So, unit of A is ms^{-3} similarly

And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m} \times 100 = 2\%$

$\frac{\Delta v}{v} \times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$

$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

(v) = $\frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3\ |\bar{Q}| = 5, Q = 60^o$

Magnitude of resultant

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$


R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q+4)i + (4+4)j + (10+14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24\cos90^0}$

R = $\sqrt{625}$

R = 25 units



ఖైదీలకు ఉపాధి..!

నోటు పుస్తకాలను తయారు చేస్తున్న దృశ్యం



- జిల్లా జైల్లో కుటీర పరిశ్రమల ఏర్పాటు
- తయారీకి ప్రత్యేక శిక్షణ
- రోజు కూలి రూ.50 చెల్లింపు
- జిల్లాలో జైలు ఉత్పత్తుల విక్రయశాలలు
- తక్కువ ధరకే వస్తువుల అమ్మకాలు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : జైళ్ల శాఖ ఉపాధి వైపు అడుగులు వేస్తోంది. జైలు ఆవరణలో కుటీర పరిశ్రమలను నెలకొల్పారు. బుక్ బైండింగ్, స్టీల్ ఫర్నిచర్ పరిశ్రమలతో పాటు నర్సరీని ఏర్పాటు చేశారు. జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సత్ప్రవర్తనతో పాటు వృత్తి నైపుణ్యతను పెంపోందిస్తున్నారు. ఖైదీలకు ప్రత్యేకంగా శిక్షణను ఇచ్చి రోజు కూలీ రూ.50 చెల్లిస్తూ ఉత్పత్తులను తయారు చేయిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్, ఉట్నూర్‌లో జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరంగల్, చర్లపల్లి సెంట్రల్ జైల్లో తయారవుతున్న ఉత్పత్తులను తక్కువ ధరకే ప్రజలకు విక్రయిస్తున్నారు.

కుటీర పరిశ్రమలు..

జైళ్లశాఖ స్వయం ఉపాధి కోసం జిల్లా జైల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం 160 పేజీలు, 200 పేజీల నోట్ పుస్తకాలను తయారు చేస్తున్నారు. ఈ పుస్తకాలను జిల్లాలోని కస్తూర్బా కళాశాలలకు అందజేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో (మైనేషన్) జైలు ఉత్పత్తుల విక్రయశాలను ఏర్పాటు చేశారు. వరంగల్, చర్లపల్లి సెంట్రల్ జైల్‌లో ఖైదీలతో తయారు చేయబడిన వస్తువులను విక్రయిస్తున్నారు. ఉట్నూర్‌లో సైతం నూతనంగా జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి వస్తువులను విక్రయిస్తున్నారు. నర్సరీని ఏర్పాటు చేసి పండ్లు, పూల మొక్కలు, వేప, కరివేపాకు, ఔషధ మొక్కలను లక్షకు పైగా పెంచుతున్నారు. నూతనంగా జైళ్ల శాఖ అదనంగా.. స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతుల ఇచ్చింది. ఇందుగాను రూ.4లక్షల నిధులను సైతం విడుదల చేసింది. స్టీల్ ఫర్నిచర్ వర్క్ చేయడానికి అనుభవం ఉన్న వారితో ఇప్పటికే ఖైదీలకు శిక్షణను ఇప్పించారు. 2018 నూతన సంవత్సరంలో స్టీల్ పరిశ్రమను ప్రారంభించేందుకు జైలుశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. త్వరలో మరిన్ని కుటీర పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని జైళ్ల శాఖ అధికారులు తెలిపారు.



జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీ

తక్కువ ధరకే విక్రయం..

జిల్లా జైల్లో తయారువుతున్న ఉత్పత్తులను జైళ్ల శాఖ అధికారులు జిల్లాలో రెండు (మైనేషన్)విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అతితక్కువ ధరకు, నాణ్యమైన వస్తువులను విక్రయిస్తున్నారు. 160 పేజీలున్న ఒక నోటు పుస్తకం బయట మార్కెట్‌లో రూ.30 ఉండగా.. జైళ్ల శాఖ వారు కేవలం రూ.25మాత్రమే విక్రయిస్తున్నారు. 200 పేజీల నోటు పుసకం బయట మార్కెట్ ధర రూ.35 నుంచి రూ.40 వరకు ఉండగా.. జైలు శాఖ వారు కేవలం రూ.30కే అందిస్తున్నారు. నర్సరీలను ఏర్పాటు చేసి లక్ష మొక్కల పెంపకం చేపట్టారు. ఇందులో పూలు, పం డ్లు, ఔషధ మొక్కలు, టేకు ఇతర మొక్కలను పెంచుతున్నారు. ప్రైవేట్ నర్సరీల వారు మొక్కను బట్టి రూ.20నుంచి రూ.30, రూ.40 వరకు విక్రయిస్తున్నారు. జైలు శాఖ వారు రూ.10నుంచి రూ.20 వరకు ప్రజలకు అవసరమైన మొక్కలను అందజేస్తున్నారు. ఈ స్టీల్ పరిశ్రమ ద్వారా స్టీల్ ఫర్నిచర్స్, టేబుల్స్, అల్మారాలు, ర్యాక్‌లు, స్టూడెంట్ టేబుల్స్, చెప్పుల స్టాండ్లు, ఇతర వస్తువులను తయారు చేయనున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు హాస్టళ్లు, పాఠశాలల్లో ఈ జైలు ఉత్పత్తులను అతి తక్కువ ధరకే అందజేయనున్నారు.

రోజు కూలి రూ.50..

జిల్లా జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు జైలు శాఖ అధికారులు ఉపాధి కల్పిస్తున్నారు. జైలు జీవితం గడిపిన అనంతరం బయటకు వచ్చిన తర్వాత వారు మళ్లీ నేరాలు చేయకుండా వారికి వృత్తి నైపుణ్యతలో శిక్షణను ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా జైల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో ఖైదీలతోనే ఉత్పత్తులను తయారు చేయిస్తున్నారు. ఈ పరిశ్రమల్లో పనులు చేసిన ఖైదీలకు రోజు కూలి రూ.50 చెల్లిస్తున్నారు. శిక్ష పూర్తైన తర్వాత విడుదలైనప్పుడు వారు చేసిన పని దినాలు మొత్తం కూలీని లెక్కగట్టి ఖైదీలకు అందజేస్తున్నారు. ఇతర ఖైదీలకు సైతం వారు ఎంచుకున్న వృత్తిలో శిక్షణను ఇస్తున్నారు. శిక్ష కాలంలో ఖైదీలకు సత్ప్రవర్తన ఉపాధి పొందడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారు. మహిళలకు, పురుషులకు వేరు వేరుగా వృత్తిలో శిక్షణను ఇచ్చి వారిలో నైపుణ్యతను పెంపొందిస్తున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ప్రభుత్వం ద్వారా ఉపాధి కోసం రుణ సదుపాయాన్ని సైతం కల్పిస్తున్నారు. ఇలా జైలు శాఖ స్వ యం ఉపాధి పొందడంతో పాటు ఖైదీలకు సై తం ఉపాధిని కల్పిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా జైలును ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని ఇతర జైళ్లలో కూడా ఖైదీలకు వృత్తి నైపుణ్యతను పెంపొందించి స్వయం ఉపాధివైపు అడుగులు వేస్తున్నారు.

సత్ప్రవర్తనతో పాటు వృత్తి నైపుణ్యతను పెంపొందిస్తున్నాం..

శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు తిరిగి తప్పుచేసి జైలుకు రాకుండా వారికి వృత్తి నైపుణ్యతను పెంపొందిస్తున్నాం. సత్ప్రవర్తనతో పాటు వారు ఎంచుకున్న వృత్తిలో ప్రత్యేక నిపుణులతో శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం జిల్లా జైలులో ఉన్న కుటీర పరిశ్రమల్లో పని చేస్తున్న ఖైదీలకు రోజుకు రూ.50 కూలి చెల్లిస్తున్నాం. వారు శిక్ష కాలం పూర్తైన తర్వాత తిరిగి వెళ్లే సమయంలో కూలి మొత్తం చెల్లిస్తున్నాం. ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లతో మాట్లాడి ఖైదీలకు జీవనోపాధిని కల్పిస్తున్నాం.



\- మల్లారెడ్డి, జైలు సూపరింటెండెంట్



ఆదిలాబాద్ జిల్లా జైలు


శిబిరంలో భాగంగా ఆలయాల పరిసరాలను శుభ్రం చేస్తున్న వలంటీర్లు

- జోరుగా శీతాకాల శిబిరాలు
- ఉత్సాహంగా పాల్గొంటున్న వలంటీర్లు
- వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సులు

పల్లెల్లో 'ఎన్ఎస్ఎస్' సేవలు

జిల్లాలోని పలు గ్రామాల్లో జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్) శీతాకాలం శిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ శిబిరాల ద్వారా గ్రామాల్లో వలంటీర్లు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాల శుభ్రతతోపాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు.

-ఖానాపూర్

జాతీయ సేవా పథకం కార్యక్రమాల్లో ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కళాశాలలో వంద మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లున్నారు. కొన్ని సంవత్సరాలుగా వివిధ బ్యాచుల వలంటీర్లతో మండలంలోని అనేక గ్రామాల్లో ప్రతి ఏటా సామాజిక సేవా కార్యక్రమాల శిబిరాలను నిర్వహిస్తూ సాధ్యమైనంత మేరకు పల్లెలకు సేవలు చేస్తున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఎంఏ ఖాలిక్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఇన్‌చార్జి క్యాతం సంతోష్‌రెడ్డి నేతృత్వంలో సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఒక నిర్ధిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని వారం రోజులు అక్కడే బస చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి గ్రామంలోనూ ప్రజలను భాగస్వామ్యులుగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వారు సేవచేసే చోట పరిసరాల పరిశుభ్రత, హరితహారం, పర్యావరణం, ఎయిడ్స్, ప్లాస్టిస్ వాడకంతో కలిగే నష్టాలు ఇంకా ఇతరత్రా పలు సామాజిక అంశాల మీద అవగాహన కల్పిస్తున్నారు. జాతీయ సేవా పథకం ఆమలు చేస్తున్న ప్రతీ గ్రామంలో రోడ్లను శుభ్ర పరుచడం, మురికి కాలువల్లో పూడిక తీయడం, రోడ్ల పక్కన చెట్ల పొదలుంటే తొలగించడం, రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడం, ప్రార్థనా స్థలాలు, మందిరాలున్న ఆవాసాలను, ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలను, గ్రామ చావిళ్లను, బస్సు షెల్టర్‌లను శుభ్రం చేస్తున్నారు. తర్లాపాడులో నిర్వహించిన ఈ శీతాకాల శిబిరంలో సొంత ఖర్చుతో గ్రామంలోని పశువుల కోసం ఒక నీటి తొట్టెను కూడా నిర్మించారు. వలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఎంఏ ఖాలిక్, ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్‌రెడ్డి దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ ఉద్దేశాలను వివరిస్తున్నారు. గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యంలో తాము ఒక చిన్న పాత్రను పోషిస్తున్నామని, భవిష్యత్తులో కూడా తమ జాతీయ సేవా పథకం కార్యక్రమాలు మరిన్ని గ్రామాలకు విస్తరిస్తామన్నారు. తర్లాపాడు గ్రామాన్ని దత్తత తీసుకొని రెండేళ్లు ఇక్కడే సేవా కార్యక్రమాలను అమలు చేశామన్నారు. ఇప్పటి వరకు ఖానాపూర్ మండలంలోని దిలావర్‌పూర్, పాతయెల్లాపూర్, ఎక్బాల్‌పూర్, సుర్జాపూర్, బాదనకుర్తి, మస్కాపూర్, తర్లాపడు గ్రామాల్లో శిబిరాలు నిర్వహించామని ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్‌రెడ్డి తెలిపారు.


తర్లాపాడులో పశువుల తాగునీటి కోసం తొట్టెను నిర్మిస్తున్న వలంటీర్లు

ఉన్నత స్థాయికి ఎదగవచ్చు



ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా జూనియర్ కళాశాల నుంచి పై చదువుల్లో కూడా కొనసాగుతుంటే వారికి ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి. ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు పొందిన వారికి భవిష్యత్తులో ఆర్మీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు కూడా ఉపయోగపడుతుంది. ఖానాపూర్ వలంటీర్లలో కొందరిని ఎంపిక చేసి, వారికి మంచి తర్ఫీదు ఇచ్చి ప్రతిభా పోటీల్లో పాల్గొనడానికి దీటుగా తయారు చేస్తాం. ఆ దిశగా కృషి జరుగుతోంది.

-క్యాతం సంతోష్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్

ఎంతో సంతోషంగా ఉంది



నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం బీపీసీ చదువుతున్నాను. నాకు ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉంది. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం, పల్లె సంస్కృతిని నేర్చుకోవడం కొత్త అనుభూతిని ఇచ్చింది. భవిష్యత్తులో కూడా నేను ఈ జాతీయ సేవా పథకంలో కొనసాగుతాను.

-కే.మౌనిక, ఎన్ఎస్ఎస్ వలంటీర్

మంచి అనుభూతిని ఇచ్చింది



జాతీయ సేవా పథకంలో వలంటీర్‌గా పనిచేయడం గొప్ప అనుభూతిని కల్పించింది. తర్లాపాడు గ్రామంలో జరిగిన శిబిరంలో పాల్గొన్నా. పలు సేవాకార్యక్రమాలు నిర్వహించాను. సొంత ఊరిలోనే పనిచేసినట్లుగా ఫీల్ అయ్యాను. ఈ గ్రామ ప్రజలతో మమేకం అయ్యాను. కొత్త కొత్త విషయాలను కూడా తెలుసుకున్నాను.

- ఏ. సుమలత, ఎన్ఎస్ఎస్ వలంటీర్

మాతో భాగస్వాములయ్యారు



మేము తర్లాపాడు గ్రామంలో నిర్వహించిన ఈ శీతాకాల శిబిరంలో తర్లాపాడు గ్రామస్తులు మాతో మమేకం అయ్యారు. మాతో చేయి చేయి కలిపారు. మంచి ఆదరణ చూపారు. ఈ అంశాలన్ని నాలో రెట్టించిన ఉత్సాహం కలుగ చేశాయి. ఈ శిబిరం నా జీవతంలో మరిచిపోలేని ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది.

-ఎన్. రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్

దేశ సేవగా భావిస్తున్నాను



గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను అమలు చేయడం దేశ సేవగా భావిస్తాను. పల్లె ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తాను. భవిష్యత్తులో కూడా నా చదువు కొనసాగినంత వరకు ఎన్ఎస్ఎస్‌లో కొనసాగుతా. నాకు వీలైనంత వరకు గ్రామాలకు మరింత సేవ చేస్తా.

- ఎం. అనిల్, ఎన్ఎస్ఎస్ వలంటీర్


ప్రజలకు ప్లాస్టిక్ నియంత్రణ, మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


ఆవాసాలను ఊడ్చి శుభ్రం చేస్తున్న వలంటీర్లు

వలంటీర్లు బాగా కష్టపడ్డారు



ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మా గ్రామంలో ఎంతో కష్టపడారు. ఇందులో ఉన్న బాలికలు కూడా బాలురతో పోటీపడి మరీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్లు ఊడ్చారు. పశువుల తొట్టి నిర్మించారు. ఒక మంచి కార్యక్రమంలో నేను కూడా భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది.

-కడార్ల బీరయ్య, తర్లాపాడు గ్రామస్తుడు

NEET MODEL PAPER





Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

దేవరకోటలో పల్లకీ ఊరేగింపు



పల్లకీ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నిర్మల్ కల్చరల్ : జిల్లా కేంద్రంలోని దేవరకోట లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్వామివారి పల్లకీ ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కిషన్, కోటగిరి శ్రీధర్, రామానుజన్, పాల్దె మహేందర్, నాంపల్లి నర్సయ్య, బండి లత, పత్తి శివప్రసాద్ తదితరులున్నారు.

శబరిమలకు అయ్యప్ప భక్తుల పయనం

నిర్మల్ కల్చరల్: హరిహర క్షేత్రంలో 41రోజుల పాటు దీక్షలు చేపట్టిన అయ్యప్ప భక్తులు శుక్రవారం శబరిమలకు బయలు దేరి వెళ్లారు. గురుస్వామి చెనిగారపు చిన్నయ్య ఇరుముడి కట్టి యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో గురుస్వాములు నవయుగమూర్తి, వేణుగోపాల్‌రెడ్డి, మురళి, పాకాల రాంచందర్ తదితరులున్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం

నిర్మల్ కల్చరల్: పట్టణంలోని గండిరామన్న దత్తసాయి ఆలయంలో సంకటహర చతుర్థిని పురస్కరించుకొని శుక్రవారం వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ లక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించారు. పట్టణంతో పాటు చుట్ట పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోన్‌రెడ్డి, జోగు భూషణ్, పూజారులు అనురాగ్‌శర్మ, సందీప్ తదితరులున్నారు.

పూలే ఆశయాలను నెరవేర్చాలి

నిర్మల్ కల్చరల్: సావిత్రిబాయిపూలే ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. సాయన్న అన్నారు. గురువారం పట్టణంలోని రాంనగర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బీసీ మహాసభ ఆధ్వర్యంలో పూలే చిత్రపటాన్ని పాఠశాలలకు బహుకరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అశోక్, రాజన్న, అఖిల్, విజయ్, అలివేలు, నర్సయ్య ఉన్నారు.

పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు



కొత్త సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు వస్తుందని ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు అయ్యన్నగారి భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సామ రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం సన్మానించారు. సామాన్య కార్యకర్తగా పార్టీలో చేరిన వీరిద్దరికీ పదవులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒడిసెల శ్రీనివాస్, శ్రావణ్‌రెడ్డి, మురళి, సాయికిరణ్, శశిరాజ్ వర్మ, అయ్యన్నగారి రాజేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రేపు ఉమ్మడి జిల్లా వార్డెన్ల సమావేశం

నిర్మల్ టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్ల సంక్షేమ వార్డెన్ల సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రమేశ్‌చంద్ర తెలిపారు. నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు హాజరుకావాలని కోరారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న మండల అధ్యక్షురాలు గుజ్జారి కౌసల్య

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. మండల అధ్యక్షురాలు గుజ్జారి కౌసల్య అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ సమాచారాన్ని మండల వ్యవసాయాధికారి వీణ వివరించారు. బీసీ వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన ఎందుకు అందించడం లేదని జడ్పీటీసీ అడ్వాల పద్మ అధికారులను నిలదీశారు. మండల విద్యాధికారి మాజిద్ మాట్లాడుతూ పదో తరగతిలో ఫలితాలు పెంచడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ నారాయణ మాట్లాడుతూ భూరికార్డుల ప్రక్షాళనతో మండలంలో 95 శాతం భూములు క్లియర్ అయినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. వెల్మల్ బొప్పారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు నిఖిల మాట్లాడుతూ కేసీఆర్ కిట్ పథకంలో లబ్ధిదారులు కావడానికి 12 వారాలలోపు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గర్భిణులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. స్మశానవాటిక నిర్మాణ బిల్లు రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని బాబాపూర్ సర్పంచి శ్రీవిద్య తెలిపారు. వందశాతం ఇంటి పన్ను చెల్లించేలా ప్రజాప్రతినిధులు సహకరించాలని ఈవోపీఆర్‌డీ వనజ సూచించారు. తిర్‌పెల్లి, సంగంపేట్, పొట్టపెల్లి(కె), కంజర్, వడ్యాల్ తాండ గ్రామపంచాయతీల కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు ఆమె తెలిపారు. కస్తూర్బా విద్యాలయంలో ఉన్నత ఫలితాలకోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి నవిత తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ అడ్వాల పద్మ, తహసీల్దార్ నారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సర్పంచుల గైర్హాజరు

మండల సర్వసభ్యసమావేశానికి అధిక సంఖ్యలో సర్పంచులు గైర్హాజరయ్యారు. లక్ష్మణచాంద సర్పంచి బిట్లింగ్ నారాయణ, కనకాపూర్ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్, బాబాపూర్ సర్పంచ్ శ్రీవిద్య మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. మిగితా 13 మంది సమావేశానికి హాజరు కాలేదు. లక్ష్మణచాంద ఎంపీటీసీ లక్కల గంగయ్య, మాజీ మండల అధ్యక్షురాలు ద్యావత్ సుజాత, బొప్పారం ఎంపీటీసీ పాపాయిగారి రాంరెడ్డి సమాశేశానికి హాజరు కాలేదు.

నిత్యావసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలి



సరుకులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నిర్మల్‌టౌన్: పేద ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి అన్నారు. పట్టణంలోని సోఫినగర్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ హసీనాబేగం ఉస్మాన్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును శుక్రవారం ప్రారంభించారు. గతంలో స్థానికంగా రేషన్ షాపు లేకపోవడంతో ఈద్‌గాం రేషన్ షాపు ద్వారా ప్రజలు సరుకులు తీసుకోవడంతో ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తేవడంతో జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చి నూతన రేషన్ షాపును సోఫినగర్‌లో ఏర్పాటు చేశామన్నారు. స్థానిక కౌన్సిలర్ మహ్మద్ ఉస్మాన్, తహసీల్దార్ శంకర్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు అజింబిన్‌యాహియా, చెనిగారపు నరేశ్, మజార్, విజయ్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న రోగికి యువకుల రక్తదానం



రక్తదానం చేస్తున్న మధుసూదన్, గణేశ్

నిర్మల్ క్రైం : లక్ష్మణచాంద మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లన్న అనారోగ్యంతో పట్టణంలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం అతడికి బీ పాజిటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలిపారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్తం అందుబాటులో లేకపోవడంతో రక్తదానానికి కృషి చేస్తున్న నరహరికి రోగి కుటుంబీకులు సమాచారం అందించారు. శుక్రవారం అతడి మిత్రులకు తెలుపడంతో కొరిటికల్ గ్రామానికి చెందిన పాటుకురి మధుసూదన్ రక్తం అందజేశారు. అలాగే ఏరియా దవాఖానలో చికిత్సపొందుతున్న ఆనంద్‌కు బీ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కొరిటికల్ గ్రామానికి చెందిన ఎనుగందుల గణేశ్ రక్తదానం చేసి రోగి ప్రాణాలను కాపాడారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడిన రక్తదాతలను కుటుంబీకులు, వైద్యులు అభినందించారు.

కళానైపుణ్యాన్ని వెలికితీసేందుకే యువతరంగ్ పోటీలు



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్

నిర్మల్ కల్చలర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యువతరంగ్-2018 పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కళానైపుణ్యాన్ని వెలికితీసేందుకే యువతరంగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో కళాశాల పేరును నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యపాల్‌రెడ్డి, సంతోష్ కుమార్, సూర్యసాగర్, పీజీరెడ్డి, శ్రీనివాస్, చంద్రకుమార్, శోబానంద్, ఉమేశ్ తదితరులున్నారు.

కార్మికులపై కక్ష సాధింపు చర్యను వీడాలి

నిర్మల్ కల్చరల్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్ష సాధింపు చర్యను వీడాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం డిపో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్యక్రమంలో శేఖర్, యూనియన్ సభ్యులు తదితరులున్నారు.

ముగిసిన ఆక్యుప్రెషర్ శిబిరం

నిర్మల్ టౌన్: జిల్లా కేంద్రంలోని వంజరి సంఘం కార్యాలయంలో శివాజి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆక్యుప్రెషర్ శిబిరం శుక్రవారం ముగిసింది. పది రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరంలో రాజస్థాన్‌కు చెందిన వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెడిసెమ్మె రాజు, నాయకులు మురళి, శివ, డాక్టర్ కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల వినతి

నిర్మల్ టౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ కృషి చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టాన్ని చేయాలని బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకులుకేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు థామస్, గంగన్న, రాజు, లక్ష్మణ్, తుకారాం పాల్గొన్నారు.

సీపీఎస్ అంతం అయ్యేవరకు పోరాటం


నిర్మల్ కల్చరల్: సీపీఎస్ అంతం అయ్యేవరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శశిరాజ్ అన్నారు. శుక్రవారం టీపీయూఎస్ ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల భవిష్యత్తుకు ఆశని పాతంగా మారిన సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందు కోసం ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. ఈ నెల 7వ తేదీన గజ్వేల్‌లో జరిగే ఆయూత ధర్మ దీక్షకు తమ సంఘం పూర్తిగా మద్దతు తెలియజేస్తుందన్నారు. సీపీయస్ ఉద్యోగుల న్యాయ బద్ధమైన హక్కుల పోరాటంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదర్శన్, దత్తురాం పటేల్, అరుణ్‌రాజ్, రాజేశ్వర్ ఉన్నారు.

'ఏకలవ్య' ఆధ్వర్యంలో చర్చాగోష్టి

సోన్: జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'సెల్‌ఫోన్లతో ప్రయోజనాలు- దుష్పరిణామాలు' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. సెల్‌ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, వాహనాలు నడిపేటప్పుడు, వాహనాల్లో పెట్రోల్ పోసేటప్పుడు, చార్జింగ్ పెట్టినప్పుడు, ఉరుములు, మెరుపులు పడే సమయంలో సెల్‌ఫోన్లను వాడకూడదని సూచించారు.విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం తొడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు కె.రమేశ్, సి.ముత్తన్న, కిశోర్‌కుమార్, నీరజ, జయంతి పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

దిలావర్‌పూర్, అక్కాపూర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు


దిలావర్‌పూర్ కాల్వ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

దిలావర్‌పూర్: మండలంలో ని ప్రభుత్వం జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శుక్రవారం కాల్వ లక్ష్మీ నర సింహస్వామి ఆలయం వద్ద పరిసరాలను శుభ్రం చేశా రు. అనంతరం ఆలయం వద్ద ఉన్న చెత్తను తొలగించారు. ఆల యం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీ విద్య, ప్రిన్సిపాల్ అలెగ్జాండర్ పాల్గొన్నారు.

అక్కాపూర్‌లో..

సోన్: మండలంలోని అక్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శుక్రవారం కార్యక్రమం ప్రారంభించారు. మొదటి రోజు మూఢ నమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మా ధ్యమిక కళాశాల నోడల్ అధికారి ఆర్. దస్రునాయక్, ప్రిన్సిపాల్ కె. శంకర్, జాతీయ సేవా విభాగం అధికారి శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద: స్త్రీనిధి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని స్త్రీనిధిబ్యాంకు ఏజీయం శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశం మందిరంలో స్త్రీనిధి రుణాలపై మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అతితక్కువ వడ్డీకి మహిళలకు రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. రుణాలను సరిగా ఉపయోగించికొని మహిళలు స్వావలంబన సాధించాలన్నారు. రుణాలపై అసిస్టెంట్ మేనేజర్లు కిశోర్,లావణ్య మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభు త్వం వడ్డీశాతాన్ని తగ్గించినట్లు చెప్పారు. ప్రారంభంలో 14 శాతం ఉన్న వడ్డీ రేటు ప్రస్తుతం 12 శాతానికి తగ్గించారన్నారు. ఏపీ ఎం నారాయ ణ, వివిధ గ్రామాల సమా ఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భూమి కేటాయించడంపై హర్షం

నిర్మల్‌టౌన్: జిల్లా కేం ద్రంలో అంబేద్కర్ భవన ని ర్మాణానికి భూమిని కేటయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు దళిత సంఘం నాయకులు పసాద్, దేవోళ్ల గంగాధర్ , మెట్టు గంగాధర్ పే ర్కొన్నారు. మంత్రి అల్లోల నిధులు మంజూరు చేశారని,స్థల విషయంలో జా ప్యం జరగడంతో కలెక్టర్ జోక్యం చేసుకొని స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.

‘ఉపాధ్యాయుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా’

భైంసారూరల్ : ఉపాధ్యాయుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేగాం గ్రామంలోని ఎమ్మెల్యే.. ఆయన నివాసంలో టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం రద్దుకు ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాలు, స్థానిక సమస్యలపై సీఎం కేసీఆర్‌తో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి నాగభూషణ్, సత్యనారాయణ, గణపతి, గంగాధర్, శ్రీనివాస్, భోంస్లే గంగాధర్, గోరేకర్ శంకర్, గోపాల్‌రెడ్డి, లింగన్న, ఇంద్రసేనారెడ్డి, నితిన్ పాల్గొన్నారు.

పాఠశాల క్యాలెండర్..

లోకేశ్వరం : మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో రామకృష్ణ పాఠశాలకు చెందిన క్యాలెండర్‌ను ఎంఈవో రవీందర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో స్వామీ వివేకానందుడి జీవిత ఘట్టాలతో పాటు సందేశాత్మకమైన సూక్తులు ఉన్నాయని పేర్కొన్నారు. కరస్పాండెంట్ సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


రామకృష్ణ పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో


ముథోల్‌లో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

పీఆర్టీయూ క్యాలెండర్..

ముథోల్: మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయ ఆవరణలో పీఆర్టీయూ క్యాలెండర్, డైరీని ఎంఈవో మైసాజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అన్నెల మల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు సుదర్శన్, జనరల్ సెక్రటరీ మొఖీమ్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.గంగాధర్, ఉపాధ్యాయులు అబ్దుల్ అహద్ పాల్గొన్నారు.

నూతన పద్ధతులు, ఆధునిక వ్యవసాయంతో

అన్నదాతకు మేలు

ప్రముఖ వ్యవసాయశాస్త్రవేత్త ఎల్. కిషన్‌రావు

నిర్మల్, నమస్తే తెలంగాణ: రైతులు సంప్రదాయ వ్యవసాయ విధానానికే పరిమితం కాకుండా నూతన ఆధునిక విధానాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్.కిషన్‌రావు అభిప్రాయపడ్డారు. నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులతో కలిసి శుక్రవారం పసుపు క్షేత్రాలను సందర్శించారు. పసుపు పంటలు ఒకేరకమైన వంగడంతో పండించడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కేరళ ప్రాంత కొత్తరకం వంగడం ఏసీసీ 79తో అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచించారు. తొలిసారిగా ఆ విత్తనాన్ని జిల్లా రైతులకు అందజేసి దిగుబడులను ప్రయోగత్మకంగా నిరూపించామన్నారు. పచ్చి విత్తన పసుపు ఎకరాకు 200 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తోందని, ఉడకబెట్టి ఆరిన పసుపు 40 నుంచి 45 క్వింటాళ్ల ఉత్పత్తి సాధించవచ్చునని వివరించారు. విత్తన పసుపు పంట ఎకరాకు రూ. రెండున్నర నుంచి మూడులక్షల మేర ఆదాయం సాధించవచ్చునన్నారు. మేడిపెల్లి గ్రామ యువరైతు వేణుగోపాల్‌ను ఆదర్శంగా తీసుకొని పసుపు సాగు చేయాలని సూచించారు. ఆరుతడి పద్ధతులు, బెడ్, డ్రిప్ విధానంతో పాటు సకాలంలో విత్తనాలు వేసే సమయాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు వస్తాయన్నారు. జనవరి మొదటి వారంలోనే పసుపు విత్తనం వేస్తే ఏడు నెలల వ్యవధిలోనే ఈ కొత్త రకం వంగడం ద్వారా ఉత్పత్తి సాధ్యమన్నారు. సాధారణ వంగడాలను వినియోగిస్తే కనీసం తొమ్మిది నెలల వ్యవధి పడుతుందని గుర్తుచేశారు. నూనత విధానాన్ని రైతులందరూ పాటించాలని సూచించారు. మేడిపెల్లి గ్రామంలో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా లక్ష్మణచాంద, మామడ, దిలావర్‌పూర్, ఖానాపూర్ తదితర ప్రాంతాల రైతులు తరలివచ్చారు.


నూతన వంగడంతో సాధించిన పసుపు దిగుబడిని చూపిస్తున్న శాస్త్రవేత్త, రైతులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కుభీర్: మండలంలోని పల్సి గ్రామానికి చెందిన సీహెచ్ సాయినాథ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బాధితుడికి దేగాంలోని తన నివాసంలో అందజేశారు. సాయినాథ్ తలకు గాయమై కార్పొరేట్ దవాఖానలో చికిత్స చేయించుకోగా ఖర్చయిన డబ్బుల కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. సంజీవ్‌రెడ్డి, తూం రాజేశ్వర్ తదితరులున్నారు.


బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ఆర్టీసీ కార్మికుల ధర్నా

భైంసా, నమస్తేతెలంగాణ : పట్టణంలోని ఆర్టీసీ డీపో ఎదుట టీఎంయూ, ఈయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు శుక్రవారం ధర్నా చేపట్టారు. కేంద్రం ప్రవేశ పెట్టిన మోటారు వాహన చట్టం సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎంయూ, ఈయూ అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న, ఓఎస్డీ రావు, ఎంఏ హాది, గంగయ్య, ప్రేమ్ స్వరూప్, చిన్నయ్య, గోపాల్, గంగారాజు, త్రియంబక్ తదితరులున్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి


కల్లూర్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

కుంటాల : దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలోని పుణె సమీపంలో జరిగిన భీమ కోరేగాం ఘటనను నిరసిస్తూ శుక్రవారం కల్లూర్ జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో నిర్మల్–భైంసా ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా రూరల్ సీఐ కే ప్రవీణ్‌కుమార్, ఎస్సై యూనీస్ అక్కడకు చేరుకొని ఆందోళనకారును శాంతింపజేశారు. ఆందోళనలో మండల బాధ్యులు కరుణాకర్, మాజీ ఎంపీపీ పెంట రవి, నాయకులు సాయన్న, నవీన్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్: మండలంలోని పార్డి(బీ) గ్రామం దళిత సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండు ప్రాంతంలో రాస్తారోకో చేశారు. అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా గ్రామపంచాయతీ మీదుగా బుద్ధవిహార్‌కు చేరుకున్నారు. ఆందోళన కార్యక్రమంలో మాజీ సర్పంచి చంద్రశేఖర్, గౌతం, విశ్వనాథ్, గజేందర్, విజయ్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ఖానాపూర్: పన్నుల వసూళ్లలో గ్రామ పంచాయతీలు వందశాతం లక్ష్యం సాధించాలని ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్‌రావు సూచించారు. మండలంలోని తర్లపాడు గ్రామపంచాయతీలో శుక్రవారం రికార్డులు పరిశీలించి.. సిబ్బంది, పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పన్నుల వసూళ్లను సత్వరం చేపట్టాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న విధంగా 12 అంశాల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏటా 4 దఫాలుగా గ్రామ సభలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈజీఎస్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి బిల్లుల చెల్లింపు జరిగేలా చూడాలన్నరు. కార్యక్మంలో సర్పంచి కట్ట శోభారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబార్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఈవో పీఆర్డీ రత్నాకర్‌రావు

కడెంలో పర్యాటకుల సందడి

కడెం : కడెం జలాశయం వద్ద శుక్రవారం పర్యాటకులతో సందడి నెలకొంది. బోట్లలో సందర్శకులు విహరిస్తూ పరిసర ప్రాంతాల అడవి అందాలను వీక్షించారు. గార్డెన్‌లో తిరుగుతూ ఆహ్లాదంగా గడిపారు. సూదూర ప్రాంతాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా కడెంకు చేరుకున్న పర్యాటకులు ఇక్కడి పార్క్‌లో సేదతీరుతూ, సాయంత్రం ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు.


జలాశంలో బోటు షికారు చేస్తున్న పర్యాటకులు

పాల ఉత్పత్తులను పెంచేందుకు కృషి

విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల

నిర్మల్‌టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా పాల ఉత్పత్తులను పెంపొందించి మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విజయ పాల డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల అన్నారు. కలెక్టర్ ప్రశాంతితో కలిసి జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ పాల డెయిరీని శుక్రవారం పరిశీలించారు. రూ. 50లక్షలతో కొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించి.. వారం రోజుల్లో పాత పాల శీతలీకరణ యంత్రాలను మార్పిడి చేయనున్నట్లు తెలిపారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర వ్యాప్తంగా పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని జిల్లాల్లో పాడి పరిశ్రమ సమైక్య సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పాల ఉత్పత్తిని పెంపొందిస్తామన్నారు. కేంద్రంలో పాలు పోసిన రైతులకు 4 రూపాయల ఇన్‌సెంటివ్ అందిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాబోయే ఏడాది కల్లా లక్ష లీటర్ల పాలను సేకరించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. సేకరణ అనంతరం పాల ప్యాకెట్లను తయారు చేసేందుకు జిల్లా కేంద్రంలో రూ. 2కోట్లతో యంత్రం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వారి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ దేవేందర్‌రెడ్డి, విజయ డెయిరీ నిర్వాహకులు నాగేశ్వర్‌రావు, రవి, రమణారెడ్డి, ఐకేపీ సభ్యులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.


పాలశీతలీకరణ కేంద్రం వివరాలు తెలుసుకుంటున్న విజయ డెయిరీ డైరెక్టర్ నిర్మల


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఐకేపీ సభ్యులు

జిల్లాలో పాల ఉత్పత్తి పెంపునకు కృషి: కలెక్టర్ ప్రశాంతి

జిల్లాలో పాల ఉత్పత్తులను పెంపొందించి స్థానికంగా మార్కెటింగ్ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. డెయిరీ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్‌తో కలిసి మాట్లాడారు. జిల్లాలో ప్రతి రోజూ 6వేల లీటర్ల సామర్థ్యాన్ని రాబోయే ఏడాది కల్లా 15 వేల లీటర్లకు పెంచనున్నట్లు చెప్పారు. పాడి పరిశ్రమాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నిర్మల్-భైంసా, ఖానాపూర్ పాలశీతలీకరణ కేంద్రాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళా సంఘాలు అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి పాలను శీతలీకరణ కేంద్రాల్లోనే విక్రయించుకునేలా చూడాలని ఆదేశించారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నిర్మల్‌టౌన్: ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని కలెక్టర్ ప్రశాంతి ఆ సంఘ నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో రాజకీయ చైతన్యం ఉన్నప్పటికీ విద్యాపరంగా మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. రామారావు, జుట్టు గజేందర్, నాయకులు ఇర్ఫాన్ ఉమామహేశ్వర్‌రెడ్డి, మహేందర్, లక్ష్మణ్, ప్రభాకర్‌గౌడ్, అన్వార్ హైమద్, శ్రీనివాస్, ఇంతియాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.


ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, సంఘ నాయకులు

ఫిబ్రవరి చివరి నాటికి మిషన్ భగీరథ నీళ్లు



మిషన్ భగీరథ పనులు పరిశీలించి ప్రగతి వివరాలను డీఈని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రేఖానాయక్

- **ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్**
- **కడెంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పనుల పరిశీలన**

కడెం: ఫిబ్రవరి నెల చివరి నాటికి ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ అన్నారు. కడెంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేపడుతున్న పనులు, కడెం, ఖానాపూర్, జన్నారం మండలాల ప్రజలకు తాగునీటిని అందించే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఫిబ్రవరిలో మొదటి విడుతగా 61 గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో నీటిట్యాంకుల నిర్మాణాలు పూర్తికాగా, కడెం మండలంలోని అంబారిపేట, ఖానాపూర్ మండలంలోని నాగాపూర్‌లో నిర్మిస్తున్న వోఎస్‌డీఆర్ ట్యాంకుల పనులు చివరి దశకు చేరినట్లు వివరించారు. ఫిబ్రవరి చివరి నాటికి కడెం, ఖానాపూర్ మండలాలకు, మార్చి చివరి నాటికి జన్నారం మండల ప్రజలకు నీటిని అందించనున్నట్లు వెల్లడించారు. పెంబి మండలంలోని అనేక గ్రామాల్లో అటవీ అనుమతులు పూర్తిస్థాయిలో రాని కారణంగా ట్యాంకుల నిర్మాణాలు కాస్త ఆలస్యంగా జరుగుతున్నట్లు చెప్పారు. మే వరకు నీటిని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మిషన్ భగీరథ, ఫిల్టర్‌బెడ్ నిర్మాణాల పనులు పూర్తి కాగా, గ్రామాల వారీగా ట్యాంకుల నిర్మాణాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో నిర్మిస్తున్న మినీ వాటర్ ట్యాంకుల పనుల్లో పురోగతి దెబ్బతింటుందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ లేక, ట్యాంకుల నిర్మాణాల్లో క్యూరింగ్ చేయడం లేదని బిహార్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ట్యాంకుల నిర్మాణాలు నాసిరకంగా చేస్తుంటే పర్యవేక్షణ కరువైందని విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈవోతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే క్వాలిటీ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చి, పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.


ప్రొసీడింగ్స్ కాపీని మత్స్య కార్మికులకు అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

సంఘ భవన నిర్మాణానికి నిధులు విడుదల

కడెంలో మత్స్య కార్మికుల సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష రూపాయల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని మత్స్యకారులకు అందించారు. ఇది వరకు ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు.